


# శ్రీ కామకోటి భక్తి కేంద్రం (USA)

https://srikamakotibhaktikendra.org



# నిత్య పూజా విధానము

శ్రీ ఇంద్రగంటి నారాయణ సోమయాజులు గారు (వేద పండితులు, పిఠాపురం)

Hara Hara Sankara ॐ Jaya Jaya Sankara



**నిత్య పూజకు కావాలిసినవి**



- విఘ్నేశ్వర ప్రతిమ లేక పసుపు గణపతి, ప్రధాన దేవతా పూజకు ఆ దేవత యొక్క పటము/ ప్రతిమ
- పసుపు, కుంకుమ, గంధం, పసుపు కలిపిన అక్షతలు
- పువ్వులు, దొరికితే మామిడి ఆకులు
- తమలపాకులు, వక్కలు, దొరికితే చిటికెడు పచ్చ కర్పూరం *(తాంబూలం కోసం)*
- దక్షిణ కోసము డబ్బులు
- ఘంట, హారతి కర్పూరం, హారతి పళ్ళెం
- దీపారాధనకుగాను అగ్గిపెట్టె
- పంచపాత్రలు-2 *(పాత్ర, అరివేణం, ఉద్ధరిణి )*, వాటిలో మంచి నీళ్ళు *(దేవుని ఉపచారాలకి ఒక పంచ పాత్ర, మన ఆచమనానికి ఒక పంచ పాత్ర)*
- అభిషేకానికి పంచామృతాలు – ఆవు పాలు, ఆవు పెరుగు, ఆవు నెయ్యి, తేనె, పంచదార, కొబ్బరినీళ్ళు, పండ్ల రసాలు
- *(ఇవేవీ లభ్యం కాని పక్షంలో అభిషేకానికి  కలశంలో ఉన్న నీరు చాలు)*
- అభిషేకం కూడా చేయాలనుకుంటే, దాని కోసం పెద్ద పళ్ళెం, అభిషేకం అయ్యాక నీళ్ళు/పంచామృతాలు పోయడానికి ఒక గిన్నె
- అగరవత్తులు లేక సాంబ్రాణి, అవి పెట్టడానికి ఒక స్టాండు *(ధూపం అన్నప్పుడు వెలిగించాలి)*
- దీపం కుందులు *(ప్రమిదలు)*, నూనె/నెయ్యి, వత్తులు *(దీపారాధన చేయటానికి సిద్ధంగా తయారుచేసి ప్రక్కన ఉంచుకోవాలి)*
- నైవేద్యానికి పండ్లు లేక అప్పుడే వండిన సాత్త్విక ఆహార పదార్థాలు అవి లభ్యం కాని పక్షంలో కొంచెం బెల్లం/ చక్కెర/ డ్రై ఫ్రూట్స్
- కూర్చోవడానికి దర్భాసనంగానీ, అంచు ఉన్న తెల్లటి వస్త్రంగానీ
- పూజ చేసేవారు తూర్పు లేదా పడమర దిశగా కూర్చోవాలి



**హరిః ఓం**



**గురు బ్రహ్మ గురు విష్ణు గురు దేవో మహేశ్వరః**

**గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః**

**శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్**

**ప్రసన్న వదనం ధ్యాయేత్సర్వవిఘ్నోపశాంతయే**

**సరస్వతీ  నమస్తుభ్యం వరదే కామరూపిణీ**

**విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతు మే సదా**

*(ముందుగా బొట్టు పెట్టుకొని, దీపారాధన చేసి, నమస్కరించుకుని, ఈ విధంగా ప్రార్థించాలి)*

## దీపారాధనం



**దీపం జ్యోతి పరబ్రహ్మ దీపం జ్యోతి జనార్ధన**

**దీపం హరతు మే పాపం దీపం జ్యోతిర్నమోస్తుతే** *(దీపం వెలిగించి గంధం, కుంకుమ బొట్టు పెట్టవలెను )*

## ఘంటారావం



**ఓం ఆగమార్ధంతు దేవానాం గమనార్ధంతు రక్షసాం**

**కురు ఘంటారవం తత్ర దేవతాహ్వానలాంఛనం** *(గంట వాయించవలెను )*

## ప్రార్థన

*(నమస్కారం చేస్తూ చదవవలెను )*



**అయం ముహూర్త స్సుముహూర్తో అస్తు**

**ఓం తదేవ లగ్నం సుదినం తదేవ తారాబలం చంద్రబలం తదేవ,**

**విద్యాబలం దైవబలం తదేవ, లక్ష్మీపతే తేంఘ్రియుగం స్మరామి**

**యశ్శివో నామరూపాభ్యాం యాదేవీ సర్వమంగళా**

**తయోః సంస్మరణాత్ పుంసాం సర్వతో జయమంగళమ్**



లాభస్తేషాం జయస్తేషాం, కుతస్తేషాం పరాభవః
ఏషామిన్దీవర శ్యామో హృదయస్థో జనార్థనః

ఓం ఆపదా మపహర్తారం దాతారం సర్వసంపదామ్
లోకాభిరామం శ్రీరామం భూయోభూయో నమామ్యహమ్

ఓం సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధికే
శరణ్యే త్ర్యంబకే దేవీ నారాయణి నమోస్తుతే

*(కుడి చేతితో అక్షతలు తీసుకుని, ఈ క్రింది మంత్రములను చెపుతూ అక్షతలు దేవుని పాదాల చెంత ఉంచవలెను)*
ఓం శ్రీలక్ష్మీ నారాయణాభ్యాం నమః
ఓం శ్రీ ఉమామహేశ్వరాభ్యాం నమః
ఓం వాణీ హిరణ్యగర్భాభ్యాం నమః
ఓం శచీపురందరాభ్యాం నమః
ఓం అరుంధతీ వశిష్ఠాభ్యాం నమః
ఓం శ్రీ సితారామాభ్యాం నమః
ఓం శ్రీ మాతా పితృభ్యో నమః
ఓం శ్రీ గురుచరణారవిందాభ్యాంనమః
ఓం సర్వేభ్యో  మహాజనేభ్యో నమః

### భూశుద్ధి

ఓం ఉత్తిష్ఠంతు భూతపిశాచా: యేతేభూమిభారకాః
ఏతేషామవిరోధేన బ్రహ్మకర్మ సమారభే *(అక్షతలను వాసన చూసి ఎడమ భుజము ప్రక్కగా వెనుక వేసుకోవలెను)*

### దేహ శుద్ధి

ఓం అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాంగతోపివా
యః స్మరేత్ పుండరీకాక్షం సబాహ్యాభ్యంతరశ్శుచిః



**పుండరీకాక్ష పుండరీకాక్ష పుండరీకాక్ష** *(ఆచమనానికి పెట్టుకున్న పంచపాత్ర లోని నీటిని ఉద్ధరిణిలోకి తీసుకుని కుడిచేతి బొటన వ్రేలుతో నీళ్ళను తమ తలపై మూడు సార్లు చల్లుకోవలెను)*

## ఆచమనం

*(కుడి చేతిని గోకర్ణాకృతిలో పెట్టి, మొదటి మూడు నామాలకు ఎడమ చేతితో ఆచమనానికి పెట్టుకున్న పంచపాత్రలో నీళ్ళను ఉద్ధరిణితో తీసుకుని, కుడి అర చేతిలో పోసుకుని శబ్దం రాకుండా త్రాగాలి. నాల్గవ నామానికి నీటితో కుడి చేతిని తుడుచుకోవాలి, తరువాతి నామాలకు నమస్కారం చేయాలి)*

*(స్త్రీలైతే స్వాహా అనరాదు నమః అనాలి)*

**ఓం కేశవాయ స్వాహా** *--- (అని తీర్ధం తీసుకోవాలి)*

**ఓం నారాయణాయ స్వాహా** *--- (అని తీర్ధం తీసుకోవాలి)*

**ఓం మాధవాయ స్వాహా** *--- (అని తీర్ధం తీసుకోవాలి)*

**ఓం గోవిందాయ నమః** *--- (అనుచూ నీళ్ళతో చేయి కడుక్కోవాలి )*

*(తరువాత నమఃస్కారం చేస్తూ క్రింది నామాలను చెప్పవలెను)*



**ఓం విష్ణవే నమః**

**ఓం మధుసూదనాయ నమః**

**ఓం త్రివిక్రమాయ నమః**

**ఓం వామనాయ నమః**

**ఓం శ్రీధరాయ నమః**

**ఓం హృషీకేశాయ నమః**

**ఓం పద్మనాభాయ నమః**

**ఓం దామోదరాయ నమః**

**ఓం సంకర్షణాయ నమః**

**ఓం వాసుదేవాయ నమః**

**ఓం ప్రద్యుమ్నాయ నమః**

**ఓం అనిరుద్ధాయ నమః**

**ఓం పురుషోత్తమాయ నమః**

**ఓం అధోక్షజాయ నమః**

**ఓం నారసింహాయ నమః**



ఓం అచ్యుతాయ నమః

ఓం జనార్ధనాయ నమః


ఓం ఉపేంద్రాయ నమః

ఓం హరయే నమః

ఓం శ్రీకృష్ణాయ నమః

ఓం శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః

## ప్రాణాయామం





పూరకం కుంభకం చైవ రేచకం తదనంతరం

ప్రాణాయామ మిదం ప్రోక్తం సర్వ దేవ వశంకరం *(ప్రాణాయామం చేయండి)*

## సంకల్పం

*(కుడి చేతిలో పుష్పాక్షతలు తీసుకొని, కుడికాలి తొడమీద ఎడమ చేయి క్రింద, కుడిచేయి పైన ఉండేలా సంకల్పము అయ్యేవరకు పట్టుకోవాలి)*

మమోపాత్తదురితక్షయద్వారా, శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం, శుభే శోభనే ముహూర్తే, శ్రీ మహావిష్ణోరాజ్ఞాయ, ప్రవర్తమానస్య, అద్యబ్రహ్మణః, ద్వితీయపరార్ధే, శ్వేతవరాహకల్పే, వైవస్వతమన్వంతరే, అష్టావింశతితమే, కలియుగే, ప్రధమే పాదే, జంబూ ద్వీపే, భరతవర్షే, భరతఖండే, మేరోర్ధక్షిణదిగ్భాగే/ క్రౌంచ ద్వీపే, రమణక వర్షే, ఐంద్ర ఖండే, రమ్యక పశ్చిమ దేశే, సప్త సముద్రంతరే లక్ష్మీ నివాస గృహే, అస్మిన్ వర్తమానే వ్యావహారికాణాం చాంద్రమానేన ప్రభవాదీనాం

షష్ట్యాః సంవత్సరాణాం మధ్యే, *(సంవత్సరము పేరు)* - సంవత్సరే, *(జనవరి15 నుంచి జూలై 14 వరకూ గల ఆరు నెలలూ ఉత్తరాయణం, జూలై15 నుండి జనవరి14 వరకు దక్షిణాయనం)*- ఉత్తరాయణే/దక్షిణాయనే, *(ఋతువు పేరు అనుకోవాలి)* - ఋతౌ , *(తెలుగు నెల పేరు)*- మాసే, *(అమావాస్యకు ముందరిరోజులైనచో బహుళపక్షము, పౌర్ణమికి ముందరి రోజులైతే శుక్లపక్షం)* శుక్ల/కృష్ణ-పక్షే, *( పంచమి అయినచో పంచమ్యాం తిధౌ అనుకోవాలి.)*- తిథౌ, *(ఆదివారాది వారములలో ఆరోజు పేరు- ఆది(భాను), సోమ(ఇందు), మంగళ(భౌమ), బధ(సౌమ్య), గురు( బృహస్పతి), శుక్ర( భృగు), శని(స్థిర))*- వాసరయుక్తాయాం, శుభ నక్షత్రయుక్తాయాం, శుభయోగ, శుభ కరణ, ఏవంగుణ విశేషణ విశిష్టాయాం, అస్యాం శుభతిథౌ, *( పురుషులైనచో)* — శ్రీమాన్ - *(మీ గోత్రం)* గోత్రస్య, *( మీ పేరు)* నామధేయస్య, ధర్మపత్నీసమేతస్య, *(స్త్రీలైనచో)*- శ్రీమతిః, *(మీ గోత్రం)* గోత్రవతిః, *(మీ పేరు)* నామధేయవతిః, సపతీ సమేతవత్యాః, సహ కుటుంబస్య, క్షేమ, స్థైర్య, ధైర్య, వీర్య, విజయ, ఆయురారోగ్య, ఐశ్వర్యాభివృద్యర్థం, సకలవిధ మనోవాంఛాఫలసిద్యర్థం, పుత్రపౌత్రాభివృద్ధ్యర్థం, సమస్త మంగళావాప్త్యర్థం,



సమస్త దురితోప శాంత్యర్థం శ్రీ లక్ష్మీనారాయణ దేవతా ముద్దిస్య, శ్రీ లక్ష్మీనారాయణ దేవతా ప్రీత్యర్థం (విష్ణు స్వరూప దేవతా పూజ), శ్రీ భవానీ శంకర దేవతా ప్రీత్యర్థం, శ్రీ భవానీ శంకర దేవతా ముద్దిస్య *(ఈశ్వర పూజ)/*

శ్రీమహాకాళీ, మహాలక్ష్మీ, మహా సరస్వతీ త్రిశక్తి స్వరూపిణీ శ్రీ లలితా పరమేశ్వరీ దేవతా ముద్దిస్య , శ్రీ లలితా పరమేశ్వరీ దేవతాప్రీత్యర్థం*( అమ్మవారి పూజ),* సంభవతా నియమేన, సంభవద్భిః ,ఉపచారైశ్చ ,కల్పోక్త ప్రకారేణ ,యావచ్ఛక్తి ధ్యాన ఆవహనాది షోడశోపచార పూజాం కరిష్యే*(చేతిలోని పుష్పాక్షతలు నీటితో వదిలి పెట్టవలెను)*

ఆదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం, శ్రీ మహాగణపతి పూజాంచ కరిష్యే*-(అని చెప్పుకుని ఆచమన పాత్ర లోని నీటిని స్పృశించవలెను)*

తదంగత్వేన కలశారాధనం కరిష్యే.

### కలశారాధన

*(కలశమునకు పెట్టుకున్న మరొక పంచపాత్రకు గంధం, కుంకుమ బొట్లు పెట్టి, కలశంలో ఒక పువ్వు, కొద్దిగా అక్షతలను వేసి, కుడి చేతితో కలశాన్ని మూసి పెట్టి, ఈ క్రింది మంత్రాలను చెప్పవలెను)*



కలశస్యముఖే విష్ణుః కంఠే రుద్రస్సమాశ్రితః, మూలే తత్ర స్థితోబ్రహ్మ

మధ్యే మాతృగణా స్మృతాః, కుక్షౌ తు సాగరా స్సర్వే సప్తద్వీపా

వసుంధరా, ఋుద్వేదో థ యజుర్వేద స్సామవేదోహ్యథర్వణః, అంగైశ్చ

సహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః

గంగేచ యమునే చైవ గోదావరి సరస్వతీ నర్మదే సింధు కావేరీ జలేస్మిన్ సన్నిధిం కురు.

ఆయాంతు దేవపూజార్థం దురితక్షయకారకాః

మంత్రకలశోదకేన దేవం, ఆత్మానం సంప్రోక్ష్య, పూజా ద్రవ్యాణి సంప్రోక్ష్య

*( కలశంలోని నీటిని పువ్వుతో దేవునిపై, తమ శిరస్సు పై, పూజా ద్రవ్యముల పై చల్లుకోవలెను)*

*(ఇక పై దేవుని ఉపచారాలకు ఈ నీటినే ఉపయోగించవలెను )*



### శ్రీమహాగణపతి లఘు పూజ

అగజానన పద్మార్కం గజానన మహర్నిశం

అనేకదంతం భక్తానాం ఏకదంతం ఉపాస్మహే.

ఏకదంతం శూర్ప కర్ణం గజవక్త్రం చతుర్భుజం,

పాశాంకుశధరం దేవం ధ్యాయేత్సిద్ధి వినాయకం

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః ధ్యాయామి, ఆవాహయామి, నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి *(గణపతి పాదాల చెంత అక్షతలు,పువ్వులు సమర్పించవలెను)*



*(ఇక్కడ కలశంలోని నీటిని మాత్రమే ఉపయోగించవలెను )*

*(పూజలో దేవుడి ఉపచారాలకు సమర్పించిన నీటిని/పాదోదకాన్ని ఒక పాత్రలోకి సేకరించాలి, పూజ అనంతరం ఈ పాదోదకాన్నే తీర్థంగా పుచ్చుకోవాలి )*

**ఓం శ్రీ మహాగణాధిపతయే నమః పాదయోః పాద్యం సమర్పయామి** *(స్వామి పాదాలు కడుగుతున్నట్లు భావిస్తూ, పాదాల మీద పువ్వుతో నీళ్ళు చల్లవలెను)*

**ఓం శ్రీ మహాగణాధిపతయే నమః హస్తయోః అర్ఘ్యం సమర్పయామి** *(స్వామి చేతులు కడుగుతున్నట్లు భావిస్తూ, చేతులకు నీళ్ళు ఇవ్వవలెను)*

**ఓం శ్రీ మహాగణాధిపతయే నమః ముఖే శుద్ధాచమనీయం సమర్పయామి** *(స్వామికి 3 సార్లు నీళ్ళు సమర్పించాలి)*

**ఓం శ్రీ మహాగణాధిపతయే నమః ఔపచారిక స్నానం సమర్పయామి** *(గణపతికి అభిషేకం చేస్తున్నట్లు భావిస్తూ స్వామిపై పువ్వుతో నీళ్ళు చల్లవలెను)*

**ఓం శ్రీ మహాగణాధిపతయే నమః స్నానానంతరం ముఖే శుద్ధాచమనీయం సమర్పయామి** *(స్వామికి 3 సార్లు నీళ్ళు సమర్పించాలి)*

**ఓం శ్రీ మహాగణాధిపతయే నమః వస్త్రయుగ్మం సమర్పయామి** *(అక్షతలు/ పువ్వులు సమర్పించాలి)*

**ఓం శ్రీ మహాగణాధిపతయే నమః యజ్ఞోపవీతం సమర్పయామి** *(అక్షతలు/ పువ్వులు సమర్పించాలి)*

**ఓం శ్రీ మహాగణాధిపతయే నమః దివ్య శ్రీ చందనం సమర్పయామి** *(పువ్వుతో గంధం సమర్పించాలి)*

**ఓం శ్రీ మహాగణాధిపతయే నమః అక్షతాన్ సమర్పయామి** *(అక్షతలు సమర్పించాలి)*

**ఓం శ్రీ మహాగణాధిపతయే నమః పుష్పమాలాం సమర్పయామి** *(పువ్వులు/పుష్పమాల సమర్పించాలి)*

*(ఈ దిగువ నామాలు జపిస్తూ గణపతిని పుష్పములతో, అక్షతలతో పూజించవలెను లేక గణపతి అధాంగ పూజ మరియు అష్టోత్తరం కూడా చేసుకోవచ్చు )*

**1. ఓం సుముఖాయనమః**

**2. ఓం ఏకదంతాయనమః**

**3. ఓం కపిలాయనమః**

**4. ఓం గజకర్ణాయనమః**

**5. ఓం లంబోదరాయ నమః**

**6. ఓం వికటాయనమః**

**7. ఓం విఘ్నరాజాయనమః**

**8. ఓం గణాధిపాయనమః**

**9. ఓం ధూమకేతవే నమః**



10. ఓం గణాధ్యక్షాయనమః

11. ఓం ఫాలచంద్రాయనమః

12. ఓం గజాననాయనమః

13. ఓం వక్రతుండాయనమః

14. ఓం శూర్పకర్ణాయనమః

15. ఓం హేరంబాయనమః

16. ఓం స్కందపూర్వజాయనమః

17. ఓం మూషక వాహనాయ నమః

18. ఓం సర్వసిద్ధిప్రదాయకాయనమః

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః నానావిధ పరిమళ పత్ర పుష్పాణి సమర్పయామి

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః ధూపమాఘ్రాపయామి *(అగరవత్తుల ధూపం చూపించవలెను.)*

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః సాక్షాత్ దీపం దర్శయామి *( దీపం వెలిగించి గణపతికి చూపిస్తూ, ఆ దీప కాంతిలో స్వామిని ఆపాదమస్తకం దర్శించవలెను)*

ధూప దీప అనంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి *(3 సార్లు భగవంతునికి నీటిని సమర్పించాలి)*

## నైవేద్యం

శ్రీ మహాగణాధిపతయే నమః గుడోపహారం/ఫల నైవేద్యం నివేదయామి

*(బెల్లం ముక్కను /అరిటిపండ్లు నివేదన చేయాలి, వాటి పై నీటిని చల్లుచూ)*

ఓం అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాంగతో పివా య: స్మరేత్ పుండరీకాక్షం సబాహ్యాభ్యంతరశ్శుచి:

పుండరీకాక్ష, పుండరీకాక్ష, పుండరీకాక్షాయ నమ:

*(పువ్వుతో నైవేద్యం చుట్టూ 2సార్లు నీరు తిప్పుతూ)*




సత్యం త్వర్తేన పరిషించామి *(పగలు నివేదనకు)*

ఋతంత్వా సత్యేన పరిషించామి *(రాత్రి నివేదనకు)*

అమృతమస్తు *(పుష్పంతో /ఉద్ధరిణితో నైవేద్యం పై జలం ఉంచి)*

అమృతోపస్తరణమసి స్వాహా *(అదే జలాన్ని దేవుడికి చూపి, ఆ జలాన్ని ప్రక్కకు సేకరించాలి )*

*(5 సార్లు భగవంతునికి నైవేద్యం చూపిస్తూ)*



ఓం ప్రాణాత్మనే నమః | ఓం అపానాత్మనే నమః| ఓం వ్యానాత్మనే నమః| ఓం ఉదానాత్మనే నమః | ఓం సమానాత్మనే నమః| ఓం బ్రహ్మణ్యే నమః *(కళ్ళు మూసుకుని, స్వామి మనం సమర్పించిన నైవేద్యం స్వీకరిస్తున్నట్టుగా భావించాలి)*

*(తరువాత క్రింది మంత్రాలు పలుకుతూ 5సార్లు భగవంతునికి నీటిని సమర్పించాలి)*

మధ్యే మధ్యే పానీయం సమర్పయామి, అమృతాపిధానమసి- ఉత్తరాపోశనం సమర్పయామి,

హస్తౌ ప్రక్షాళయామి, పాదౌ ప్రక్షాళయామి, ముఖే ఆచమనీయం సమర్పయామి

శ్రీ మహాగణాధిపతయే నమః దక్షిణ సహిత కర్పూర తాంబూలం సమర్పయామి *(తమలపాకులు, వక్క, పచ్చ కర్పూరం, దక్షిణ సమర్పించవలెను )*

శ్రీ మహాగణాధిపతయే నమః మంగళనీరాజనం సందర్శయామి. *(గణపతికి కర్పూర హారతి చూపవలెను)*

శ్రీ మహాగణాధిపతయే నమః నీరాజనానంతరం ఆచమనీయం సమర్పయామి *( స్వామికి 3 సార్లు నీరు సమర్పించవలెను)*

## మంత్రపుష్పం



*( పువ్వులు, అక్షతలు చేతిలో పట్టుకుని)*

సుముఖశ్చైక దంతశ్చ కపిలో గజకర్ణకః

లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః

ధూమ కేతుః గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః

వక్రతుండ శ్శూర్పకర్ణో హేరంబః స్కందపూర్వజః

షోడశైతాని నామాని యః పఠేత్ శృణు యాదపి

విద్యారంభే వివాహే చ ప్రవేశే నిర్గమే తథా

సంగ్రామే సర్వ కార్యేషు విఘ్నస్తస్య న జాయతే

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః సువర్ణ మంత్రపుష్పాంజలిం సమర్పయామి *( అంటూ పువ్వులు, అక్షతలు స్వామి పాదాల వద్ద సమర్పించాలి)*

## ఆత్మప్రదక్షిణ

యానికాని చ పాపాని జన్మాంతర కృతాని చ

తాని తాని ప్రణశ్యంతి - ప్రదక్షిణ పదేపదే

పాపోహం పాపకర్మాహం- పాపాత్మా పాప సంభవం



త్రాహిమాం కృపయా దేవ శరణాగత వత్సలా

అన్యథాశరణం నాస్తి- త్వమేవ శరణం మమ

తస్మాత్ కారుణ్య భావేన - రక్షరక్ష గణాధిప

శ్రీ మహాగణాధిపతయే నమః ఆత్మప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి

*(అంటూ 3 సార్లు సవ్యదిశలో ఆత్మ ప్రదక్షిణం చేయాలి, తరువాత సాష్టాంగ నమస్కారం చేసి )*

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః సాష్టాంగ/పంచాంగ  నమస్కారాన్ సమర్పయామి

*( స్వామికి నమస్కరిస్తూ)*

ఆయుర్దేహి యశోదేహి శ్రియం సౌఖ్యంచ దేహిమే పుత్రాన్ పౌత్రాన్ ప్రపౌత్రాంశ్చ దేహిమేగణనాయక

శ్రీ మహాగణాధిపతయే నమః ప్రార్ధన నమస్కారాన్ సమర్పయామి

శ్రీ మహాగణాధిపతయే నమః ఛత్ర చామరాది సమస్త రాజోపచారాన్ సమర్పయామి

*(అంటూ స్వామికి పువ్వులు కానీ అక్షతలు కానీ సమర్పించాలి)*

*(చేతిలో అక్షతలు తీసుకుని వాటిని ఆచమన పాత్రలోని నీటితో వదులుతూ)*

అనయా ధ్యాన ఆవాహనాది షోడశోపచార పూజయాచ భగవాన్ సర్వాత్మకః శ్రీ మహాగణాధిపతి స్సుప్రీతో సుప్రసన్నో వరదో భవతు*( అని అనాలి )*

ఏతత్ ఫలం సర్వం శ్రీ మహాగణేశార్పణమస్తు *(నమస్కరిస్తూ)*

శ్రీ మహాగణాధిపతి ప్రసాదం శిరసాగృహ్ణామి *(అనుకొని నమస్కరించుకొని, దేవుని వద్ద గల అక్షతలు ,పుష్పములు తమ శిరస్సున ధరించవలసినది.)*

*(తదుపరి పసుపు గణపతిని కొద్దిగా ఉత్తరం వైపుకి జరుపవలెను.)*

శ్రీ మహాగణాధిపతయే నమః యధాస్థానం ప్రతిష్టాపయామి - శోభనార్థం పునరాగమనాయచ.

Hara Hara Sankara

Jaya Jaya Sankara





## ప్రధాన దేవతా పూజ ప్రారంభం

*(చేతిలో పుష్పాక్షతలు తీసుకొని, కుడికాలి తొడమీద ఎడమ చేయి క్రింద, కుడిచేయి పైన ఉండేలా సంకల్పము అయ్యేవరకు పట్టుకోవాలి)*

**పూర్వోక్త ఏవంగుణ విశేషణ విశిష్టాయాం, శుభతిథౌ,** *( పురుషులైనచో)-* **శ్రీమాన్,** *(మీ గోత్రం)* **గోత్రస్య,** *(మీ పేరు)* **నామధేయస్య, ధర్మపత్నీసమేతస్య,** *(స్త్రీలైనచో)-* **శ్రీమతిః,** *(మీ గోత్రం)* **గోత్రవతిః,** *(మీ పేరు)* **నామధేయవతిః, సపతీ సమేతవత్యాః శ్రీ లక్ష్మీనారాయణ దేవతా ముద్దిస్య, శ్రీ లక్ష్మీనారాయణ దేవతా ప్రీత్యర్థం** (విష్ణు స్వరూప దేవతా పూజ), **శ్రీ భవానీశంకర దేవతా ముద్దిస్య , శ్రీ భవానీ శంకర దేవతా ప్రీత్యర్థం** *(ఈశ్వర పూజ)*/ **శ్రీమహాకాళీ, మహాలక్ష్మీ, మహా సరస్వతీ త్రిశక్తి స్వరూపిణీ శ్రీ లలితా పరమేశ్వరీ దేవతా ముద్దిస్య, శ్రీ లలితా పరమేశ్వరీ దేవతా ప్రీత్యర్థం** *(అమ్మవారి పూజ)* **ఇతః పూర్వ సంకల్పిత ప్రకారేణ సకలవిధ మనోవాంఛాఫలసిద్ధ్యర్థం, సంభవతా నియమేన, సంభవద్భిః, ఉపచారైశ్చ కల్పోక్త ప్రకారేణ యావచ్ఛక్తి ధ్యాన ఆవహనాది షోడశోపచార పూజాం కరిష్యే** *(చేతిలోని పుష్పాక్షతలు నీటితో వదిలిపెట్టి నమస్కరించవలెను)*

### ధ్యానం

*(ఇక్కడ మీరు ఏ దేవతనుద్దేశించి పూజ చేస్తున్నారో ఆ దేవత యొక్క ధ్యాన శ్లోకం చదువుకోవచ్చును. ఉదాహరణకు శివ, విష్ణు, అమ్మవారి ధ్యాన శ్లోకాలు ఇవ్వబడినవి)*

*(నమస్కారం చేస్తూ )*



**శాంతం పద్మాసనస్థం శశిధర మకుటం పంచవక్త్రం త్రినేత్రం**
**శూలం వజ్రం చ ఖడ్గం పరశుమభయదం దక్షభాగే వహంతం**
**నాగం పాశం చ ఘంటాం ప్రళయ హుతవహం సాంకుశం వామ భాగే**
**నానాలంకారయుక్తం స్ఫటికమణి నిభం పార్వతీశం నమామి**
**ఓం శ్రీ భవానీ శంకర దేవతాభ్యో నమః - ధ్యాయామి ధ్యానం సమర్పయామి**

**అరుణాం కరుణా తరంగితాక్షీం**
**ధృతపాశాంకుశ పుష్పబాణ చాపామ్**
**అణిమాదిభిరావృతాం మయూఖైః**
**అహమిత్యేవ విభావయే భవానీం**

**ధ్యాయేత్ పద్మాసనస్థాం వికసితవదనాం పద్మపత్రాయతాక్షీమ్**



హేమాభాం పీతవస్త్రాం కరకలిత లసద్ధేమ పద్మాం వరాంగీమ్

సర్వాలంకారయుక్తాం సతతమభయదాం భక్తనమ్రాం భవానీం

శ్రీవిద్యాం శాంతమూర్తిం సకలసురనుతాం సర్వసంపత్ప్రదాత్రీమ్

సకుంకుమవిలేపనా మళికచుంబి కస్తూరికాం

సమంద హసితేక్షణాం సశరచాప పాశాంకుశాం

అశేషజనమోహినీం అరుణమాల్యభుషోజ్జ్వలాం

జపాకుసుమ భాసురాం జపవిధౌ స్మరేదంబికాం

ఓం శ్రీ లలితాదేవ్యై నమః - ధ్యాయామి ధ్యానం సమర్పయామి

శాంతాకారం భుజగశయనం పద్మనాభం సురేశం

విశ్వాకారం గగన సదృశం మేఘవర్ణం శుభాంగం

లక్ష్మీకాంతం కమలనయనం యోగిహృద్ధ్యానగమ్యం

వందే విష్ణుం భవభయహరం సర్వలోకైకనాథం

లక్ష్మీం క్షీరసముద్రరాజ తనయాం శ్రీరంగధామేశ్వరీం |

దాసీభూత సమస్తదేవ వనితాం లోకైక దీపాంకురాం॥

శ్రీమన్మంద కటాక్ష లబ్ధ విభవద్-బ్రహ్మేంద్ర గంగాధరాం |

త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజాం వందే ముకుందప్రియాం

ఓం శ్రీ లక్ష్మీనారాయణ స్వామినే నమః - ధ్యాయామి ధ్యానం సమర్పయామి

**ఆవాహనం**

*(పురుష దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

అత్రాగచ్ఛ జగద్వంద్య సురలోకైక పూజిత

అనాథనాథ జీవేశ సుస్థిరా భవ సర్వదా

*(స్త్రీ దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

అత్రాగచ్ఛ జగన్మాతా సర్వలోకైక వన్దితే

సుస్థిరా భవమే గేహే సర్వాభీష్ట ప్రదాయినీ



ఓం శ్రీ- - -- - -- - -నమః ఆవాహయామి

## ఆసనం

*(పురుష దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

ఆసనం రత్న ఖచితం సువర్ణేన సునిర్మితం

అర్పయామి తవప్రీత్యై జగన్నాథ నమెస్తుతే

*(స్త్రీ దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

సింహాసనం రత్నమయం నిర్మితం విశ్వకర్మణా

సమర్పయామి దేవేశి సర్వానుగ్రహకారిణీ

ఓం శ్రీ- - -- - -- - -నమః ఆసనం సమర్పయామి

## పాద్యం



*(పురుష దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

గంగా జలం సమానీతం పావనానిచ సర్వశః

ప్రక్షాళయామి త్వత్పాదౌ దేవదేవ దయానిధే

*(స్త్రీ దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

సరస్వతీ జలం దేవి పాపనాశన కారకం

ప్రక్షాళయామ్యంఘ్రియుగ్మం ప్రసీద పరమేశ్వరీ



ఓం శ్రీ- - -- - -- - -నమః పాద్యం సమర్పయామి

## అర్ఘ్యం

*(పురుష దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

కుసుమాక్షత సంయుక్తం నిర్మలం సుజలా విభో



అహం అర్ఘ్యం ప్రదాస్యామి ఇష్ట కామ్యస్య సిద్ధయే

*(స్త్రీ దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

**పుష్పాక్షత సుసంయుక్తం నిర్మలం సుజలం తథా**

**ఇదమర్ఘ్యం ప్రదాస్యామి వాంఛితార్థ ప్రదాయిని**

**ఓం శ్రీ.........నమః అర్ఘ్యం సమర్పయామి**

## ఆచమనం

*(పురుష దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

**నమో భగవత్ తుభ్యం ముని మానస పూజిత**

**గృహాణాచమనం దేవ సర్వ లోకైక నాయక**

*(స్త్రీ దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

**మయానీతం జలం దివ్యం అమృతేన సుమిశ్రితం**

**గృహాణాచమనం దేవి సర్వ లోకైక నాయకీ**

**ఓం శ్రీ.........నమః ముఖే ఆచమనీయం సమర్పయామి**

## స్నానం



*(పురుష దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

**తీర్థోదకం సమానీతం స్నానార్థం లోక వందిత**

**స్వీకురుష్వ జలం దివ్యం భక్త చిత్త స్థిరాసన**

*(స్త్రీ దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

**తీర్థోదకం సమానీతం స్నానార్థం విశ్వపూజితే**

**స్వీకురుష్వ జలం దివ్యం భక్త కష్టప్రణాశినీ**



ఓం శ్రీ.........నమః శుద్ధోదక స్నానం సమర్పయామి

*(ఇక్కడ పంచామృతాలతో అభిషేకం కూడా చేసుకోవచ్చు)*

## వస్త్రం



*(పురుష దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

పీతాంబరం ప్రదాస్యామి తప్త కాంచన సన్నిభం

సం గృహాణ మయానీతం నమస్తే తుష్టికారక

*(స్త్రీ దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

దివ్య వస్రం మయాదేవి తప్త కాంచన సన్నిభం

ప్రదాస్యామి మహాదేవి కల్పితం భక్తి చేతసా

ఓం శ్రీ.........నమః వస్త్రయుగ్మం సమర్పయామి

## యజ్ఞోపవీతం

బ్రహ్మ సూత్రం ఇదం దేవ నిర్మితం బ్రహ్మణా స్వయం

గృహాణ పరమం దివ్యం సురరాజార్చితేశ్వర/ సురరాజార్చితేశ్వరీ

ఓం శ్రీ.........నమః యజ్ఞోపవీతం సమర్పయామి

## గంధం



*(పురుష దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

చందనాగరు కస్తూరీ ఘనసార సమన్వితం

గంధం గృహాణ దేవేశ సర్వశాస్త్ర విశారద

*(స్త్రీ దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

చందనాగరు కస్తూరీ ఘనసార సమన్వితం



గంధం గృహాణ దేవేశి సురరాజార్చితేశ్వరీ

ఓం శ్రీ.........నమః శ్రీగంధం సమర్పయామి

## ఆభరణం



*(పురుష దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

అంగుళీ ముద్రికాశ్చైవ మకుటం కుండలం తథా

కేయూర హారాభరణాన్ గృహ్యతామస్మదర్పితాః

*(స్త్రీ దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

స్వర్ణ నూపురసంయుక్తాన్ కేయూరాన్ రత్న భూషితాన్

హార కుండల సంయుక్తాన్ అర్చయామి సదాముదే

ఓం శ్రీ.........నమః ఆభరణాని సమర్పయామి

## అక్షతలు

అక్షతాన్ హరిద్రాన్ దివ్యాన్ శాలీయాన్ తండులాన్ శుభాన్

పూజార్థంచ ప్రదాస్యామి విశ్వేశ్వరి/విశ్వేశ్వర  నమోస్తుతే

ఓం శ్రీ.........నమః అక్షతాన్ సమర్పయామి

## పుష్పమాలా

*(పురుష దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

మాలతీ వకుళాదీని జాజీకుందముఖానిచ

మయాహృదాని పుష్పాణి పూజార్థం ప్రతిగృహ్యతాం



*(స్త్రీ దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

పద్మం శతపత్రకంచైవ మల్లికా వకుళా తథా

చంపకా పారిజాతాశ్చ పుష్పాణి ప్రతిగృహ్యతాం

ఓం శ్రీ ..........నమః పుష్పమాలాం సమర్పయామి

*(ఇక్కడ పై శ్లోకం చెప్పిన తరువాత, మీరు పూజ చేసే ప్రధాన దేవత యొక్క అథాంగ పూజ, ఆ దేవత యొక్క అష్టోత్తరము లేక సహస్రం మరియు ఇతర ఆ దేవతా స్తోత్రములతో కూడ పూజ చేసుకోవచ్చు లేదా క్లుప్తంగా ఈ దిగువ మంత్రాలు జపిస్తూ కూడా పుష్పములతో, అక్షతలతో పూజ చేసుకోవచ్చు)*


## ఈశ్వర పూజ :

ఓం నిధనపతయే నమః ఓం నిధనపతాంతికాయ నమః
ఓం ఊర్ధ్వాయ నమః ఓం ఊర్ధ్వలింగాయ నమః
ఓం హిరణ్యాయ నమః ఓం హిరణ్యలింగాయ నమః
ఓం సువర్ణాయ నమః ఓం సువర్ణలింగాయ నమః
ఓం దివ్యాయ నమః ఓం దివ్యలింగాయ నమః
ఓం భవాయ నమః ఓం భవలింగాయ నమః
ఓం శర్వాయ నమః ఓం శర్వలింగాయ నమః
ఓం శివాయ నమః ఓం శివలింగాయ నమః
ఓం జ్వలాయ నమః ఓం జ్వలలింగాయ నమః
ఓం ఆత్మాయ నమః ఓం ఆత్మలింగాయ నమః
ఓం పరమాయ నమః ఓం పరమలింగాయ నమః



ఓం భవాయ దేవయ నమః ఓం భవస్య దేవస్య పత్న్యై నమః
ఓం శర్వాయ దేవాయ నమః ఓం శర్వస్య దేవస్య పత్న్యై నమః
ఓం ఈశానాయ దేవాయ నమః ఓం ఈశానస్య దేవస్య పత్న్యై నమః
ఓం పశుపతయే దేవాయ నమః ఓం పశుపతయే దేవస్య పత్న్యై నమః !!
ఓం రుద్రాయ దేవాయ నమః ఓం రుద్రస్య దేవస్య పత్న్యై నమః
ఓం ఉగ్రాయ దేవాయ నమః ఓం ఉగ్రస్య దేవస్య పత్న్యై నమః !!

Hara Hara Sankara Jaya Jaya Sankara



ఓం భీమాయ దేవాయ నమః ఓం భీమస్య దేవస్య పత్నై్య నమః !

ఓం మహతే దేవాయ నమః ఓం మహతో దేవస్య పత్నై్య నమః !!

### శ్రీ లక్ష్మీ నారాయణ పూజ :



ఓం కేశవాయ నమః

ఓం నారాయణాయ నమః

ఓం మాధవాయ నమః

ఓం గోవిందాయనమః

ఓం విష్ణవే నమః

ఓం మధుసూదనాయ నమః

ఓం త్రివిక్రమాయ నమః

ఓం వామనాయ నమః

ఓం శ్రీధరాయ నమః

ఓం హృషీకేశాయ నమః

ఓం పద్మనాభాయ నమః

ఓం దామోదరాయ నమః

ఓం సంకర్షణాయ నమః.

ఓం వాసుదేవాయ నమః

ఓం ప్రద్యుమ్నాయ నమః

ఓం అనిరుద్ధాయ నమః

ఓం పురుషోత్తమాయ నమః

ఓం అధోక్షజాయ నమః

ఓం నారసింహాయ నమః

ఓం అచ్యుతాయ నమః

ఓం జనార్ధనాయ నమః

ఓం ఉపేంద్రాయ నమః

ఓం హరయే నమః



ఓం శ్రీకృష్ణాయ నమః

## శ్రీ లక్ష్మీఅష్టోత్తర శతనామావళి

## శ్రీ లలితా పరమేశ్వరి పూజః

ఓం మహాకాళ్యై నమః

ఓం వారాహ్యై నమః

ఓం జ్యోత్స్నాయైనమః

ఓం బ్రహ్మణ్యై నమః

ఓం బ్రాహ్మ్యై నమః

ఓం వహ్నిమండలవాసిన్యై నమః

ఓం వైష్ణవ్యై నమః

ఓం శివాయై నమః

ఓం సుభద్రాయై నమః

ఓం సర్వాస్త్రధారిణ్యై నమః

ఓం అనంతాయై నమః

ఓం మహాసరస్వత్యై నమః

ఓం సుగంధపరిమళాయై నమః

ఓం మహాబలాయై నమః

ఓం మహాలక్ష్మై నమః

ఓం సర్వ దేవస్తుతాయై నమః



ఓం శ్రీ.........నమః నానా విధ పరిమళ పత్ర పుష్పాక్షతాని సమర్పయామి



**ధూపం**



*(పురుష దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

దశాంగం గుగ్గులోపేతం సుగంధ ద్రవ్య మిశ్రితం

ధూపం దాస్యామ్యహం దేవ ప్రీత్యర్థం పురుషోత్తమా

*(స్త్రీ దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

దశాంగం గుగ్గులోపేతం సుగంధ ద్రవ్య సంయుతం

ధూపం దాస్యామితే దేవి ప్రీత్యర్థం పరమేశ్వరీ

ఓం శ్రీ---------నమః ధూపం సమర్పయామి

**దీపం**



*(పురుష దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

అంధకార వినాశార్థం గోఘృతేన సమన్వితం

దీపం దాస్యామి దేవేశ రక్షమామ్ భక్తవత్సల

*(స్త్రీ దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

సాజ్యం త్రివర్తి సంయుక్తం వహ్నినా యోజితంమయా

గృహాణ మంగళం దీపం త్రైలోక్యతిమిరాపహం

ఓం శ్రీ---------నమః దీపం సమర్పయామి

ధూప దీప అనంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి *(3 సార్లు భగవంతునికి నీటిని సమర్పించాలి)*


**నైవేద్యం**



*(పురుష దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

నైవేద్యం షడ్రసోపేతం అగ్నినాపచనం స్వయం

భక్ష్యభోజ్య సమాయుక్తం ప్రీత్యేత్వత్ప్రతిగృహ్యతాం



*(స్త్రీ దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

**నైవేద్యం షడ్రసోపేతం భక్ష్యభోజ్య సమన్వితం**

**భక్త్యార్పితం ఇదం ద్రవ్యం స్వీకురుష్వ మహేశ్వరీ**

**శ్రీ.............. నమః నైవేద్యం నివేదయామి**

*(నివేదన పదార్థములపై నీరు చల్లుతూ)*

**ఓం అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాంగతో పివా యః స్మరేత్ పుండరీకాక్షం సబాహ్యాభ్యంతరశ్శుచిః,**

**పుండరీకాక్ష, పుండరీకాక్ష, పుండరీకాక్షాయ నమః**

*(పువ్వుతో నైవేద్యం చుట్టూ 2సార్లు నీరు తిప్పుతూ)*

**సత్యం త్వర్తేన పరిషించామి** *(పగలు నివేదన)*

**ఋతంత్వా సత్యేన పరిషించామి***( రాత్రి నివేదన)*

**అమృతమస్తు** *(పుష్పంతో /ఉద్ధరిణితో నైవేద్యం పై జలం ఉంచి)*

**అమృతోపస్తరణమసి** *(అదే జలాన్ని, దేవుడికి చూపి)*

*(5 సార్లు భగవంతునికి నైవేద్యం చూపిస్తూ)*

**ఓం ప్రాణాత్మనే నమః । ఓం అపానాత్మనే నమః। ఓం వ్యానాత్మనే నమః। ఓం ఉదానాత్మనే నమః । ఓం సమానాత్మనే నమః। ఓం బ్రహ్మణ్యే నమః**

*(క్రింది మంత్రాలు పలుకుతూ 5సార్లు భగవంతునికి నీటిని సమర్పించాలి)*


**మధ్యే మధ్యే పానీయం సమర్పయామి,**

**అమృతాపిధానమసి- ఉత్తరాపోశనం సమర్పయామి,**

**హస్తౌ ప్రక్షాళయామి, పాదౌ ప్రక్షాళయామి**

**ముఖే ఆచమనీయం సమర్పయామి**

**తాంబూలం**




*(పురుష దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

**యాలా లవంగ సంయుక్తం పూగీఫల సమన్వితం**

**నాగవల్లీ దళైర్యుక్తం తాంబూలం ప్రతిగృహ్యతాం**

**సువర్ణ ముద్రికాయుక్తాన్ నవరత్నసమన్వితాన్**



ఏతత్ కర్మ సమృద్ధ్యర్థం దక్షిణాం ప్రదదామ్యహం

*(స్త్రీ దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

యాలా లవంగ సంయుక్తం పూగీఫల సమన్వితం

నాగవల్లీ దళైర్యుక్తం గృహాణ వరదోభవ

సువర్ణ ముద్రికాయుక్తాన్ నవరత్నసమన్వితాన్

ఏతత్ కర్మ సమృద్ధ్యర్థం దక్షిణాం ప్రదదామ్యహం

ఓం శ్రీ.........నమః దక్షిణ సహిత కర్పూరతాంబూలం సమర్పయామి

## నీరాజనం



*(పురుష దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

ఘృతవర్తి సహస్రైశ్చ కర్పూర శకలైస్తథా

నీరాజనం మయాదేవ సర్వ పాప వినాశక

*(స్త్రీ దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

మంగళం దేవదేవేశి మంగళం పరమేశ్వరీ

మంగళం సిద్ధిదాత్రీచ మంగళం శుభదాయినీ

ఓం శ్రీ.........నమః మంగళనీరాజనం దర్శయామి

## మంత్రపుష్పం



*(పురుష దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*

సువర్ణ పుష్ప సంయుక్తం నానాపుష్ప సమన్వితం

మంత్రపుష్పం ప్రదాస్యామి గృహాణ వరదో భవ

*(స్త్రీ దేవతా పూజలో వాడవలసిన శ్లోకం)*



సువర్ణ పుష్ప సంయుక్తం నానాపుష్ప సమన్వితం

మంత్రపుష్పం ప్రదాస్యామి గృహాణ మంగళప్రదే

ఓం శ్రీ----------నమః మంత్రపుష్పాంజలిం సమర్పయామి

## ఆత్మ ప్రదక్షిణ

యానికాని చ పాపాని జన్మాంతర కృతాని చ

తాని తాని ప్రణశ్యంతి - ప్రదక్షిణ పదేపదే

పాపోహం పాపకర్మాహం- పాపాత్మా పాప సంభవం

త్రాహిమాం కృపయా దేవ శరణాగత వత్సలా

అన్యథాశరణం నాస్తి- త్వమేవ శరణం మమ

తస్మాత్ కారుణ్యభావేన - రక్షరక్ష మహేశ్వర*( మహేశ్వరీ)*

ఓం శ్రీ----------నమః ప్రదక్షిణ త్రయ నమస్కారాన్ సమర్పయామి

ఓం శ్రీ----------నమః సాష్టాంగ/పంచాంగ నమస్కారాన్ సమర్పయామి

ఓం శ్రీ --------------..నమః ఛత్ర చామరాది సమస్త రాజోపచారాన్ సమర్పయామి.

## అపరాధ క్షమాపణ

అపరాధ సహస్రాణి, క్రియంతేఽ హర్నిశం మయా

దాసో ఽ యమితి మాం మత్వా, క్షమస్వ పరమేశ్వర/ పరమేశ్వరి

ఓం శ్రీ----------నమః అపరాధ క్షమాపణం సమర్పయామి

Hara Hara Sankara ॐ Jaya Jaya Sankara



## ప్రార్థన



గతం పాపం గతం దుఃఖం గతం దారిద్ర్యమేవచ

ఆగతా సుఖసంపత్తిః పుణ్యాచ్ఛ తవ దర్శనాత్॥

రూపం దేహి జయం దేహి యశోదేహి ద్విషోజహి

పుత్రాన్ దేహి ధనం దేహి సర్వాన్ కామాంశ్చ దేహిమే॥

శ్రీ.........నమః ప్రార్థన నమస్కారాన్ సమర్పయామి

## పూజా సమర్పణం

మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం జనార్దన

యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తుతే

ఓం తత్సత్ బ్రహ్మార్పణమస్తు *( అంటూ కుడి చేత్తో అక్షతలు నీళ్ళు విడిచిపెట్టాలి)*

కాయేన వాచా మనసేంద్రియైర్వా, బుద్ధ్యాత్మనావా ప్రకృతేః స్వభావాత్

కరోమి యద్యత్ సకలం పరస్మై, నారాయణాయేతి సమర్పయామి

శ్రీ ..........ప్రసాదం శిరసా గృహ్ణామి

*( పూజ చేసిన పుష్పాక్షతలను తల పై ధరించవలెను, చివరలో పూజలో భగవంతునికి నివేదించిన ప్రసాదాన్ని, పాదోదకాన్ని తీర్థంగా పుచ్చుకోవాలి)*

సర్వే భవంతు సుఖినః

సర్వే సంతు నిరామయాః

సర్వే భద్రాణి పశ్యన్తు

మా కశ్చిత్ దుఃఖ భాగ్భవేత్

ఓం శాంతి: శాంతి: శాంతి:

**హర హర శంకర జయ జయ శంకర**

**॥స్వస్తి॥**